# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

**• బీఆర్ఎస్ ముషీరాబాద్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే ముఠా గోపాల్**



లంబాడితండా బస్తీలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జయసింహ



బాగ్‌లింగంపల్లి కమాన్‌బస్తీలో బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్‌కు బొట్టు పెట్టి స్వాగతం పలుకుతున్న మహిళ

చిక్కడపల్లి, నవంబర్ 14 : బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని బీఆర్ఎస్ ముషీరాబాద్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని, ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. బుధవారం రాంనగర్ డివిజన్ బాగ్‌లిగంపల్లిలోని ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాగ్‌లింగంపల్లి బంగారుమైసమ్మ ఆలయం నుంచి ప్రచారం ప్రారంభించారు. పార్టీ యువజన నాయకుడు ముఠా జయసింహ, నాయకులు, కార్యర్తలతో కలిసి ప్రచారం చేశారు. బాగ్‌లింగంపల్లి, లంబాడితండా, కమాన్ బస్తీ, శ్రీరాంనగర్ బస్తీల్లో ఇంటింటికీ తిరిగి తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ముఠా గోపాల్ మాట్లాడుతూ ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నదని, సమస్యల వలయంలో ఉన్న ముషీరాబాద్ నియోజకవర్గాన్ని గత ఐదేండ్లలో అన్ని విధాలా అభివృద్ధి చేశానన్నారు. మరో సారి ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోజస్, మన్నే దామోదర్‌రెడ్డి, డివిజన్ ఇన్‌చార్జిలు శివముదిరాజ్, నాయకులు బబ్లూ, వెంకటకృష్ణ, ఆర్.వివేక్, ఎంవీ జనార్దన్, టెంపుల్ జనార్దన్, మురళి, నాగభూషణం, జయదేవ్, కల్యాణ్ నాయక్, శివకుమార్ యాదవ్, కిరణ్, నితిన్, గోపి పాల్గొన్నారు.

## ముఠా గోపాల్‌కు క్రైస్తవుల మద్దతు



బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్‌ను సన్మానిస్తున్న క్రైస్తవ సంఘాల నాయకులు

చిక్కడపల్లి, నవంబర్15 : ముషీరాబాద్‌లో ఉన్న క్రైస్తవులంతా బీఆర్ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్‌కు పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు క్రైస్తవ సంఘాల నాయకులు ప్రకటించారు. బుధవారం బాగ్‌లింగంపల్లి వీఎస్‌టీ ఫంక్షన్ హాలులో ముషీరాబాద్‌లో ఉన్న 60 చర్చిల నిర్వాహకుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ముఠా గోపాల్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం క్రైస్తవుల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేసిందన్నారు. నియోజవర్గంలో అధిక జనాభా ఉన్న క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి చేశామని తెలిపారు. క్రైస్తవులకు ప్రభుత్వం నుంచి అందే పథకాలను అర్హులకు అందించామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు మద్దతు లభిస్తున్నదని చెప్పారు. భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో యువజన నాయకుడు ముఠా జయసింహ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వి.శ్రీనివాస్‌రెడ్డి, వివిధ సంఘాల నాయకులు, పాస్టర్లు సల్మాన్ రాజు, బెంజ్‌మెన్, రావులపాటి మోజస్, హెర్డ్‌వడ్, డేవిడ్ రాజ్, రాజేశ్ పాల్గొన్నారు.

### గాంధీనగర్‌లో విస్తృత ప్రచారం

చిక్కడపల్లి : గాంధీనగర్‌లో డివిజన్‌లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. బుధవారం అశోక్‌నగర్, తదితర కాలనీల్లో బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తులు ఇంటింటి ప్రచారం చేశారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ముఠా జయసింహ మాట్లాడుతూ ప్రచారానికి అన్ని వర్గాల ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నదని, బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయం అన్నారు. డివిజన్ ఇన్‌చార్జీలు అజయ్‌ముదిరాజ్, బొట్టు శ్రీను, పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేశ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ ముఠాపద్మ, నరేశ్, శ్రీనివాస్‌గుప్తా, గడ్డమీది శ్రీనివాస్, రవిశంకర్ గుప్తా, కిరణ్, సత్యనారాయణ. రపాశం రవి,ఎస్టీ ప్రేమ్, శ్రీధర్‌రెడ్డి, చాణిక్యరెడ్డి, దేవయ్య, భాస్కర్‌రెడ్డి, భాస్కర్, హన్మంతు, ఆనంద్, వనజ, రాజేందర్, సుధా, తదితరులు పాల్గొన్నారు.

### మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : బీఆర్ఎస్ గ్రేటర్ నాయకుడు సయ్యద్ షఖీల్


కవాడిగూడ : మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తున్నదని ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ నాయకుడు సయ్యద్ షఖీల్ అన్నారు. బుధవారం భోలక్‌పూర్ బీఆర్ఎస్ కార్యాలయంలో ఉర్దూలో ముద్రించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం షఖీల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి అంకిత భావంతో కృషి చేయడంతో పాటు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. మైనార్టీలంతా సెక్యూలర్ పార్టీ అయిన బీఆర్ఎస్‌కే మద్దతు ఇస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కారక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాధిఖ్, సయ్యర్ ఉమర్, అద్దుల్ అలీం, శంకర్‌గౌడ్, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం

ముషీరాబాద్ : బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్‌ను గెలిపించాలని కోరుతూ ముషీరాబాద్, అడిక్‌మెట్ డివి జన్లలో బుధవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బస్తీల్లో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో గత పదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జయసింహ, బి.శ్రీనివాస్‌రెడ్డి, కె.సురేందర్, రవియాదవ్, నేత శ్రీనివాస్, మహ్మద్ ఖదిర్, అనూరాధ, ప్రేమలతారెడ్డి, భాగ్యలక్ష్మి, నర్సింగ్ ప్రసాద్, టీ.సోమసుందర్, అరుణ్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి, ఎయిర్‌టెల్ రాజు, లక్ష్మణ్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, భాస్కర్ నేత, రజినీ, సుకన్య, ప్రేమలతారెడ్డి, భిక్షపతి యాదవ్, బీఎం శ్రీను, గంటల రాజు, తదితరులు పాల్గొన్నారు.



బాగ్‌లింగంపల్లిలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను అందజేస్తున్న బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జయసింహ



ముషీరాబాద్‌లో సీఎం కేసీఆర్‌కు జై కొడుతున్న మహిళ



అశోక్‌నగర్‌లో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తాకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను అందజేస్తున్న డివిజన్ అధ్యక్షుడు రాకేశ్



జవహర్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మ, నాయకులు

## అన్ని వర్గాల ప్రజల మద్దతు బీఆర్ఎస్‌కే..

**• పార్టీ యువజన నాయకుడు ముఠా జయసింహ**



ముఠా జయసింహ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ నాయకులు, ఇతరులు

చిక్కడపల్లి, నవంబర్ 15 : బీఆర్ఎస్ పార్టీలో చేరికల జోరుగా కొనసాగుతున్నాయి. బుధవారం గాంధీనగర్ డివిజన్ హిమసాయి అపార్ట్‌మెంట్ వద్ద బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్ కుమార్, ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జయసింహ సమక్షంలో బీజేపీకి చెందిన నాగరాజు, రాజు, శ్రవణతో పాటు 60 మంది యువకులు, మహిళలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ముఠా జయసింహ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు డివిజన్లలో ఇతర పార్టీల నాయకులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ గెలుపు ఖాయమని, అదే విదంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో హ్యాట్రిక్ విజయం సాధించడం తథ్యమన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముఠా పద్మ, డివిజన్ ఎన్నికల ఇన్‌చార్జీలు అజయ్ ముదిరాజ్, బొట్టు శ్రీనివాస్, ముఠా నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులు బీఆర్ఎస్‌ను బలపర్చాలి

**• అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి**



కవాడిగూడ, నవంబర్ 15: రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, పదేండ్ల పాలన మూల్యాంకనం చేసుకొని రాష్ట్రంలోని న్యాయవాదులు, మేధావులు బీఆర్ఎస్ పార్టీని మరోసాని బలపర్చాలని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం కవాడిగూడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జాతీయ పార్టీల కంటే రాష్ట్రీయ పార్టీ ప్రభుత్వాలు ప్రజా సంక్షేమ పథకాల అమలులో నూతన ఒరవడిని కొనసాగిస్తున్నాయన్నారు. అందుకు నిదర్శనం తెలంగాణ ప్రభుత్వ పథకాలేనని, జాతీయ అవార్డులే ఇందుకు నిదర్శనమని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు మాత్రమే కాదని, ఆత్మగౌరవంతో కూడిన అస్తిత్వం, ప్రజాస్వామ్య కోణంలో రాష్ట్రంలో అమలు జరిగిన సంక్షేమ పథకాల ఫలితాలను మూల్యాంకనం చేసుకొని ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన న్యాయవాదులు మేధావులకు, పౌరులకు విజ్ఞప్తి చేశారు.

## హుమాయూన్‌నగర్ పీఎస్ పరిధిలో ఫ్లాగ్‌మార్చ్



మెహిదీపట్నం, నవంబర్ 15 : ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ బందోబస్తు చేపడుతున్నామని దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ బాలస్వామి అన్నారు. బుధవారం సాయంత్రం ఆసిఫ్‌నగర్ డివిజన్‌లోని హుమాయూన్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మాసాబ్‌ట్యాంక్, అహ్మద్‌నగర్, ఫస్ట్‌లాన్సర్‌లో ఇన్‌స్పెక్టర్ సైదేశ్వర్ ఆధ్వర్యంలో అదనపు బలగాలు, పోలీస్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అదనపు డీసీపీ అశ్వాక్ అహ్మద్,ఆసిఫ్‌నగర్ ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్రీయ లోక్‌జనశక్తి పార్టీ పోటీ చేయడం లేదు..

రవీంద్రభారతి, నవంబర్ 16 : తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ పోటీ చేయడంలేదని ఆ పార్టీ జాతీయ జనరల్ సెక్రటరీ మణిమారన్ జీవీ, తెలంగాణ రాష్ట్రీయ లోక్‌జనశక్తి పార్టీ అధ్యక్షుడు ఇనుగాల భీమారావు తెలిపారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్‌డీఏ భాగస్వామ్యమైన లోక్‌జనశక్తి పార్టీ జాతీయ అధ్యక్షుడి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడంలేదన్నారు. తమ పార్టీ ఎన్‌డీఏ కూటమికి మద్దతు తెలుపుతున్నదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల అభ్యున్నతే లక్ష్యంగా తమ పార్టీ పనిచేస్తున్నదని చెప్పారు.